# సూర్య

బుధవారం13
డిసెంబర్ 2023
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# ప్రతి గిరిజన, మత్స్యకార కుటుంబానికి ఆర్థిక సహాయం

## ... వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ ) :** సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గిరిజన, మత్స్యకార కుటుంబానికి రూ. 2500 ఆర్థిక సాయం అందించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఉదయం వెంకటాచలం మండలం పూడిపర్తి, ఈదగాలి గ్రామాల్లో అసైన్మెంట్, ఎస్సీ కార్పొరేషన్ భూములు, చుక్కల భూముల లబ్ధిదారులకు మంత్రి పట్టాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిచౌంగు తుఫాన్ ప్రభావంతో సర్వేపల్లిలోని మత్స్యకారులు, గిరిజనులు ఉపాధి లేక నష్టపోయారని, వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ మేరకు సర్వేపల్లి నియోజకవర్గంలోని 16 వేల గిరిజన, మత్స్యకార కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ. 2500 చొప్పున ఆర్థిక సహాయం, బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావంతో ఇళ్లల్లోకి నీరు చేరిన కుటుంబాలతోపాటు, ప్రతి ఒక్క మత్స్యకార, గిరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తున్నట్లు మంత్రి చెప్పారు.

**దశాబ్దాల రైతుల చిరకాల కోరికను నెరవేర్చాం**

దశాబ్దాల రైతుల కలను సాకారం చేస్తూ, కోట్లాది రూపాయల విలువైన భూములకు సంపూర్ణ హక్కులు కల్పించి పట్టాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు

మిగతా 2లో

# రాజ్యసభలో పలు ప్రశ్నలను లేవనెత్తిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ ) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం పార్లమెంటులోని రాజ్యసభలో పలు అంశాలపై ప్రశ్నలు వేశారు. దేశంలో, రాష్ట్రాల వారీగా, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి జారీ చేయబడిన కిసాన్ క్రెడిట్ కార్డుల(కె.సి.సి) వివరాలు తెలియజేయాలని కోరారు. 2015-16లో 7.53 కోట్లుగా ఉన్న ఆపరేటివ్ కెసిసి ఖాతాల సంఖ్య 2021-22 నాటికి పశుసంవర్ధక మరియు మత్స్యకారులను చేర్చిన తర్వాత కూడా 7.13 కోట్లకు తగ్గింది వాస్తవమేనా,? అలా అయితే, దానికి గల కారణాలు మరియు రైతులకు మరిన్ని కిసాన్ క్రెడిట్ కార్డులను జారీ చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు తెలియజేయాలని కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయమంత్రి డా. భగవత్ కరద్ సమాధానాలుఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఆపరేటివ్ కిసాన్ క్రెడిట్ కార్డులు (కెసిసి) 45,84,547 ఉన్నాయన్నారు. వీటి బకాయిలు మొత్తం 30 సెప్టెంబర్, 2023 నాటికి రూ. 60,576.14 కోట్లు అని తెలియజేశారు. పెరుగుతున్న ఎన్ పి ఏ కారణంగా, ఆపరేటివ్ %ఖజజ% ఖాతాల సంఖ్య తగ్గిందన్నారు. 2015-16లో 7.527 కోట్ల ఖాతాలు ఉండగా 2019-20లో 6.528 కోట్లకు తగ్గిందన్నారు. 30 సెప్టెంబర్, 2023 నాటికి బ్యాంకులు, సంబంధిత శాఖలు, ఆపరేటివ్ కే సి సి ఖాతాల సంఖ్య 7.45 కోట్లకు చేరుకుందన్నారు. వీటి బకాయిలు 2015-16లో 5.78 లక్షల కోట్ల నుంచి 9.18 లక్షల కోట్లకు చేరిందని పేర్కొన్నారు. కేసీసీల సంఖ్యను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. వ్యవసాయం, సహకారం మరియుఆ రైతుల సంక్షేమ శాఖ, వ్యవసాయ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకం లబ్ధిదారులందరికీ ఈ పథకం వర్తింపజేయడానికి నిర్ణయించిందన్నారు.

# నిరాధార లేక వ్యతిరేక వార్తలపై ఫిర్యాదుల పరిష్కారానికి సరైన యంత్రాంగం ఉందా - మద్దిల గురుమూర్తి

**తిరుపతి జిల్లా నాయుడు పేట సూర్య మేజర్ న్యూస్ :** పార్లమెంట్ సమావేశాలలో భాగంగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రచార మాధ్యమాలలో వస్తున్నటువంటి నిరాధార లేక వ్యతిరేక వార్తలకు సంబంధించి ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగానికి గూర్చి నేడు ప్రశ్నించారు. ఒక వ్యక్తి లేదా వ్యక్తులకి సంబంధించి మీడియాలో నిరాధార లేక వ్యతిరేక వార్తలు ప్రచురిస్తే అలాంటిపై ఫిర్యాదును నమోదు చేయడానికి, ఫిర్యాదుల పరిష్కారం కోసం సరైన యంత్రాంగం లేదని కేంద్ర ప్రభుత్వ దృష్టిలో ఉందా అలా లేనట్లయితే జిల్లా, రాష్ట్ర, మరియు కేంద్రం అన్ని స్థాయిలలో ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వ పరిగణలో ఉందా మరియు అన్ని రకాల మాధ్యమాలలో అంతర్గత ఫిర్యాదుల పరిష్కార విధానాలను అందించడాన్ని ప్రభుత్వం పరిగణించిందా అలా అయితే, దాని వివరాలు మరియు కాకపోతే దానికి గల కారణాలు తెలుపగలరు అని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రశ్నించగా అందుకు సమాధానంగా సమాచార మరియు ప్రసార శాఖ



మిగతా 2లో

# వివిధ స్థాయిల్లో ఉన్న భూసమస్యలను పరిష్కరించుటకు సత్వరమే చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ యం హరి నారాయణన్

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** వివిధ స్థాయిల్లో ఉన్న భూసమస్యలను పరిష్కరించుటకు సత్వరమే చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ యం హరి నారాయణన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఆత్మకూరు నియోజకవర్గ సమస్యలపై శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్డీవో, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించుచున్న జగనన్నకు చెబుదాం, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో వచ్చిన రెవిన్యూ పరమైన అర్జీలను పరిష్కరించుటకు అన్ని విధాలా కృషి చేయాలన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఏమేరకు అమలు చేశారో మండలాల వారీగా సమీక్షించారు. నిర్దేశించిన వ్యవధిలోపు అన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. నోషనల్ ఖాతాలను ప్రారంభించుటకు ప్రతిపాదనలు తయారు చేయడం, ఖాతా తెరచుటకు సమస్యలున్న గ్రామాలను గుర్తించి పరిష్కరించాలన్నారు. సాదాబైనామ, ఇనామ్ భూములు, మొదలగు భూసంబంధ సమస్యలను పరిష్కరించుటకు రెవిన్యూ అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలన్నారు. అదేవిధంగా సాగుబడిలో ఉన్న భూమికి అర్హతల మేరకు హక్కు కల్పించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ సంబంధ సమస్యలు పరిష్కరించే



క్రమంలో క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రెండవ విడతలో ముడు వేల ఎకరాలకు పైగా చుక్కల భూముల సమస్యను పరిష్కరించినందుకు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాద్, ఆత్మకూరు ఆర్డీవో మధులత , జిల్లా ల్యాండ్ సర్వే సెటిల్మెంట్ అధికారి హనుమాన్ ప్రసాద్, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రతి గిరిజన, మత్స్యకార కుటుంబానికి ఆర్థిక సహాయం





కలిపి సుమారు 6691 మంది రైతులకు 8094 ఎకరాలకు పట్టాల పంపిణీ చేపట్టగా, అందులో ఒక్క సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల్లో 6610 మందికి 5,445 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పూడిపర్తి గ్రామంలో 270 మంది లబ్ధిదారులకు 358 ఎకరాల భూములకు, ఈదగాలి గ్రామంలో 242 కుటుంబాలకు 328 ఎకరాల భూములకు శాశ్వత హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పార్టీలకతీతంగా అర్హత గల పేద రైతులందరికీ భూములను పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షలకు పైగా కుటుంబాలకు ఈ పట్టాలను పంపిణీ చేస్తున్నామన్నారు. భూములు సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు సంపూర్ణ హక్కు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం గా వివరించారు. దశాబ్దాల చుక్కల భూముల సమస్యకు ఒకే ఒక్క జీవోతో పరిష్కారం చూపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.

సుమారు వందేళ్ళ అనంతరం రాష్ట్రంలో భూముల రీ సర్వే జరుగుతుందని, రైతుల భూములకు ఖచ్చితమైన హద్దులు చూపించి, శాశ్వతంగా వివాదాలు లేని భూమిని రైతులుగా అందించడమే లక్ష్యంగా భూముల రీ సర్వేకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. రీసర్వేలో ఎక్కడైనా పొరపాటు జరిగితే వెంటనే సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి అడుగులోనూ అన్నదాతకు మేలు చేసే కార్యక్రమాలే చేపడుతున్నట్లు వివరించారు.

అనంతరం లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. గిరిజనులకు బియ్యం, నిత్యావసరాలు, రైతులకు విత్తనాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, స్థానిక ప్రజాప్రతినిధులు వేమారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, మందల వెంకట శేషయ్య, కోదండరామిరెడ్డి, డక్కిలి రమణయ్య, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.

# నేర సమీక్షా సమావేశం నిర్వహణ-ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి

**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహణ ను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బుచ్చి సిఐ గా విధులు నిర్వహిస్తూ అకాల మరణం పొందడంతో, వారి ఆత్మకు శాంతి చేకూరాలని 2 నిముషాలు మౌనం పాటించి, వారి సేవలను కొనియాడారు.తుఫాన్ సమయంలో మంత్రివర్యులు, జిల్లా యంత్రాంగం సహకారం, పోలీసు అధికారుల సేవలను అభినందించినారు.జిల్లాలో చోటు చేసుకున్న, పెండింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.దర్యాప్తు పెండింగ్ లో ఉన్న కేసులపై సత్వర పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని, పారదర్శకంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలి.ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ప్రాపర్టీ నేరాల కేసులను చేధించి, రికవరీ శాతాన్ని పెంచాలి.ఇతర ప్రభుత్వ శాఖ ఉద్యోగాలతో పోలిస్తే, పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. ఆ సవాళ్లను అధిగమిస్తూ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి.నాన్ బైలబుల్ వారంట్స్ ను జారీ చేయడంలో చిత్త శుద్ధితో పనిచేయాలని, రౌడీ షీటర్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు సమాచారం సేకరించాలన్నారు.జేకేసి ఫిర్యాదుదారుల సమస్యలను వెనువెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలన్నారు.పగటి పూట,రాత్రి వేళ గస్తీలను పటిష్టంగా అమలుపరచాలని, వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించి అనుమానిత వ్యక్తులపై దృష్టి సారించాలన్నారు.కోర్ట్ లో స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా షీట్స్ లోని నిందితులకు తగిన శిక్షపడేలా కృషి చెయ్యాలి.రోడ్డు ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే, స్టేట్ హైవే లందు హైవే మొబైల్స్ ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంతో పాటు, బ్లాక్ స్పాట్ల వద్ద అవసరమైన వార్నింగ్ సిగ్నల్ లైట్లు, సూచిక బోర్డులను, స్టాపర్లను ఏర్పాటు చేయాలి.ట్రాఫిక్ నియమ నిబంధనలను గురించి విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించే కార్యక్రమాలను విద్యాసంస్థలలో నిర్వహించాలి.



సైబర్ క్రైమ్స్ వలన జరిగే నేరాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి. చైన్ స్నాచింగ్స్ జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.అనంతరం జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ %డ% నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పోక్సో %డ% రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సిఅర్. పీసీ కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ యస్, ఎన్ డి పి ఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.దర్యాప్తు బాగా చేసిన, పెండింగులో ఉన్న కేసులను తగ్గించుటలో, తుఫాన్ సమయంలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్), (క్రైమ్స్),(ఏ అర్), లీగల్ అడ్వైజర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# 80 శాతం రాయితీపై వరి వంగడాలు.

**విడవలూరు మేజర్ న్యూస్.**తుఫాన్ కారణంగా నారుమడులు దెబ్బతిన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం రాయితీతో వరి వంగడాలను అందజేస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట కృష్ణయ్య తెలిపారు మండల కేంద్రమైన విడవలూరు లోని ఆర్ బి కే లో మంగళవారం రైతులకు వరి వంగడాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం మొత్తం మీద ఇప్పటివరకు 160 మంది రైతులకు కేఎన్ఎం 16 38 అనే రకానికి చెందిన వరి వంగడాలను 80% రాయితీతో ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి నాయకులు అచ్యుత్ రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి పాశం శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు

## నిరాధార లేక వ్యతిరేక వార్తలపై ఫిర్యాదుల పరిష్కారానికి సరైన యంత్రాంగం ఉందా - మద్దిల గురుమూర్తి

మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ వివిధ మాధ్యమాలలో ప్రచురితమవుతున్న సమాచారానికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రభుత్వం సంస్థాగత యంత్రాంగాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రింట్ మీడియా కోసం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) ప్రెస్ కౌన్సిల్ చట్టం 1978 ద్వారా ఏర్పాటైన చట్టబద్ధమైన సంస్థ అని జర్నలిస్టిక్ ప్రవర్తనా నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించడానికి సెక్షన్ 14 కింద ఫిర్యాదు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయబడింది అని తెలియజేసారు. ఈ చట్ట ప్రకారం నిర్దిష్ట పరిస్థితులలో ఏ వ్యక్తి పైనైనా స్పష్టంగా పరువు నష్టం కలిగించే లేదా అవమానకరమైన కథనాలు వార్తాపత్రికలు ప్రచురించకూడదని తెలియజేసారు. అలాగే డిజిటల్ మీడియా మరియు ప్రైవేట్ శాటిలైట్ టీవీ ఛానెల్లలో వార్తల ప్రసారానికి సంబంధించి కేబుల్ టెలివిజన్ నెట్వర్క్ (నియంత్రణ) చట్టం, 1995 ప్రకారం, నిర్దేశించిన నియమావళిని ఉల్లంఘించినట్లయితే అందుకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించడానికి ప్రభుత్వం ఫిర్యాదుల పరిష్కారానికి మూడు అంచెల యంత్రాంగాన్ని ఏర్పాటు చేసిందని. చట్టాన్ని ఉల్లంఘించినట్లు గుర్తించిన చోట తగిన చర్యలు తీసుకోబడతాయి అని తెలియజేసారు.

## తూపిలిపాలెం సాగర తీరంలో శివ లింగాభిషేక మహోత్సవం







**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలం లోని తూపిలి పాలెం గ్రామంలో సముద్ర తీరాన కార్తీకమాసం చివరి రోజుసందర్భంగా మంగళవారం శివ లింగభిషేకం ఘనంగా జరిగింది.మట్టి శివ లింగాన్ని నాగేళ్ల శంకరయ్య ప్రతిస్టించారు. ఈశ్వరుని మట్టితో తయారుచేసిన శివయ్య విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకు వెళుతున్న గ్రామ కాపులు,పెద్దలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాకాడు సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొడవలూరు భక్తవత్సల రెడ్డి వాకాడు మాజీ ఏఎంసి చైర్మన్,ప్రముఖ పారిశ్రామికవేత్త పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి వాకాడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్లూరు పంచాయతీ దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, వాకాడు మండల జడ్పిటిసిసభ్యులు రౌతు రామకృష్ణ,వాకాడు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వాటంగారి వెంకటరమణయ్య,మాజీ మహేంద్ర గ్రామ కాపులు మాజీ కాపులు గ్రామస్తులు వివిధ మండలాల నుంచి వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు ముఖ్య అతిథులు ముందుగా సముద్రం నీటితో ప్రోక్షాపన చేసుకుని సముద్ర దేవత గంగాదేవికి నమస్కరించుకుని కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.

## అంగన్‌వాడి సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన





**గూడూరు, మేజర్‌న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుకు మేరకు మంగళవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్వాడీ లందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాద్యుటి అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, వేతనంలో సగం పెన్షన్, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం సరఫరా, ఆయిల్, కందిపప్పు , వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ "మెనూ" చార్జీలు, గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా, పెండింగ్‌లో ఉన్న 2017 నుంచి టిఏ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీ సర్వీస్ లో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని గూడూరు ఆర్డీవో ఏవోకి సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధ్యక్షురాలు ఏ ఇంద్రావతి, కార్యదర్శి బిఎస్ ప్రభావతి, సెక్టార్ లీడర్స్ ఎస్కె .ఆసియా, ఎస్ .లక్ష్మి, హైమావతి, ఈశ్వరమ్మ, ఎస్. ప్రసన్న, నాయకులు జోగి. శివకుమార్, సి.ఐ.టి.యు. పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య, కార్యదర్శి యస్.సురేష్, జిల్లా కమిటీ సభ్యులు బి.గోపీనాథ్, ఏ. ప్రసాద్,బి.చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మోటర్లు ధ్వంసం



**విడవలూరు మేజర్ న్యూస్.** ఉద్దేశపూర్వకంగానే రైతులకు చెందిన పది మోటర్లను ధ్వంసం చేసిన ఘటన మండలంలోని ముధవర్తిలో మంగళవారం వెలుగు చూసింది. భాధిత రైతుల కథనం మేరకు గ్రామానికి చెందిన శ్రీనివాసులు వ్యక్తి మరో వ్యక్తితో వ్యక్తిగత గొడవల కారణంగా కక్షపూరిత ధోరణితో దాదాపు పదిమంది రైతులకు చెందిన పొలాల్లో ఉన్న విద్యుత్తు మోటార్లను ధ్వంసం చేశారని తెలిపారు దీంతో దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోయారు గతంలో కూడా ఇలానే గ్రామంలో చోటు చేసుకోవడం వల్ల అప్పట్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు ప్రస్తుతం సాగు సమయం దగ్గరగా రావడంతో ఇప్పుడు కూడా శ్రీనివాసులు అనే వ్యక్తి పొలాల్లో ఉన్న విద్యుత్తు మాటలను ధ్వంసం చేయడం తమను బాధిస్తుందన్నారు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు

# ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి- ఎంఇఓ రవూఫ్

**గూడూరు, మేజర్‌న్యూస్** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం గూడూరు పట్టణంలోని పలు చోట్ల రెడ్ సంస్థ ఆద్వర్యంలో నిర్వహించగా చిల్లకూరులోని భవిత కేంద్రంలో నిర్వహించారు. చిల్లకూరులో భవిత విద్యా కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు ధాత్రుత్వంతో నిర్వహించారు. ఈ కేంద్రం పరిధిలోని దివ్యాంగులకు ప్రత్యేక ఆటల పోటీలు ఇతర పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బహుమతుల అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓలు సనత్ కుమార్,రవూఫ్ లు మాట్లాడుతూ అంగవైకల్యం జయించాలంటే మనోస్థైర్యం కలిగి ఉండాలన్నారు. అంగవైకల్యాన్ని జయించి ఎందరో ప్పపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖులుగా వెలుగొందారని విద్యార్థులకు స్పూర్తినింపారు. ,పేదవారికి రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు శారీరకంగా



మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ వీరు ప్రత్యేక నైపుణ్యాలను కలిగి ఉంటారని, వాటిని తల్లిదండ్రులు గమనించి భవిత కేంద్రాలకు పంపించి తగిన తర్ఫీదు అందించినట్లయితే ఖచ్చితంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని శారదమ్మ, సహిత ఉపాధ్యాయులు నాగరాజు, లలిత, సిఆర్పిలు భాస్కర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణపట్నం కేంద్రంగా ఆర్గానిక్ ఫార్మింగ్ వర్మీ కంపోస్ట్, సేంద్రియ ఎరువుల యూనిట్.

**ముత్తుకూరు, డిసెంబర్ 12 (మేజర్ న్యూస్)** కృష్ణపట్నం గ్రామంలో ప్రారంభించనున్న ఆర్గానిక్ ఫార్మింగ్ వర్మీ కంపోస్టు తయారీ యూనిట్, సేంద్రియ ఎరువులు, పురుగుమందుల యూనిట్ ప్రణాళికలపై స్థానిక ఉప సర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లుకు అదాని ఫౌండేషన్ అవగాహన కల్పించింది. మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా అదాని ఫౌండేషన్ ప్రతినిధులు రాజేష్ రంజన్ మాట్లాడారు. కృష్ణపట్నంలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం మరియు విలేజ్ లేన్ క్లీనింగ్‌లో వారి భాగస్వామ్యం కోసం సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి మరియు చైతన్యవంతం చేయడానికి సాధ్యమైన మార్గాల్లో కూడా మద్దతు ఇస్తుందని అన్నారు. తక్షణమే కృష్ణపట్నంలోని ఆర్ఓ వాటర్ ప్లాంట్‌కు నీటి సరఫరా కనెక్షన్ ఇవ్వాలని, వాటర్‌ప్లాంట్‌కు నిరంతరాయంగా నీటి సరఫరా కోసం జలామృతం కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కృష్ణపట్నం గ్రామపంచాయతీ గ్రామస్తుల సహాయానికి కృషి చేస్తున్నామన్నారు. వాటర్ ప్లాంట్ చుట్టూ పక్కల ఫెన్సింగ్



ఏర్పాటు చేయమని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం డిడిఓ మస్తానయ్య ,సచివాలయం అధికారులు వంశీ కృష్ణ, రాజేష్ రమేష్ బాబు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి సమస్యలపై సిఐటియు ఆద్వర్యంలో ఆందోళన




**ఉదయగిరి మేజర్‌న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుకు మేరకు మంగళవారం స్థానిక %ఐషిఎం% కార్యాలయం ముందు ధర్నా చేసారు . ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్వాడీ లందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాద్యుటి అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని , లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం సరఫరా, ఆయిల్, కందిపప్పు , వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ "మెనూ" చార్జీలు, గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా, పెండింగ్‌లో ఉన్న టిఏ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీ సర్వీస్ లో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు రజియా ప్రాజెక్ట్ అధ్యక్షురాలు మహాలక్ష్మి సిఐటియు సిపిఎం నాయకులు నాగేశ్వరరావు పర్దీన్ భాష కోడె రమణయ్య

**CHANGE OF NAME**

I, SHAILESH ANITHA JAIN W/o BABULAL SHAILESH JAIN (Old Name) Bearing Passport No. L6539655 resident of D.No. 14-4-25/55, 5 th floor, R S imperial Apartment, Anam Vari street, Kapu Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **ANITHA KUMARI W/o SHAILESH BABULAL JAIN** (New Name).

**CHANGE OF NAME**

I, BHARAT GEWARCHAND S/o GHEWARCHAND (Old Name) resident of D.No. 13-134, Achari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **BHARAT KUMAR S/o GHEWARCHAND**(New Name)

# వరద బాధితులకు అండగా ఉంటాం



**మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**


**గోవిందపల్లి పాలెం లో మత్స్యకారులకు నిత్యావసర**

**సరుకులు పంపిణీ**

**కోట, మేజర్ న్యూస్** విచాంగ్ తుఫాన్ లో నష్టపోయిన వరద బాధితులకు టిడిపి అండగా ఉంటుందని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. ఈయన మంగళవారం తిరుపతి జిల్లా, కోట మండలం తీరప్రాంత వరద పీడిత గ్రామాలలో పర్యటించి కొత్తపట్నం పంచాయతీ గోవిందపల్లి పాలెం మత్స్యకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వారిని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గోవిందపల్లి పాలెం లో ఎక్కువగా రోడ్లు దెబ్బతిన్నాయని ,తాగడానికి నీరు కరెంటు లేక ఇబ్బంది పడుతున్నారని మత్స్యకార గ్రామస్తులను పరామర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర రైతు కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు పెంచలరావు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య ,తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పాదర్తి కోటారెడ్డి ,తిరుపతి పార్లమెంట్ బీసీ నాయకులు తీగల సురేష్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు ఎరటపల్లి వసంత కుమార్ రెడ్డి, కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి, తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్నమాల అనుక్ ,గూడూరు నియోజకవర్గం టి ఎన్ టి యు సి అధ్యక్షులు చెంగల్ రావు, శ్రీనివాసులు,కోటేశ్వరరావు ,గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## గోడలపై ప్రచారం ద్వారా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పై అవగాహన.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎ.పి. శాక్స్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ,నివారణ విభాగం సహకారంతో నాయుడుపేట నవజీవన్ సి.సి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్,రైల్వేస్టేషన్, విన్నమాల అండర్ బ్రిడ్జి, సంజీవగాంధీ కాలనీ, తుమ్మూరు ప్రాంతాల్లో గోడలపై హెచ్.ఐ.వి/ఎయిడ్స్ మీద ప్రజలకు అవగాహన కల్పించేందుకు సందేశాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలు చేస్తున్నందుకు నవజీవన్ సి.సి సంస్థ సిబ్బంది, యాజమాన్యాన్ని పట్టణ ప్రజలు అభినందించారు.




## సమస్యలు తీరే వరకు ఈ సమ్మె ఆగదు.

### అంగన్వాడీ కార్మికుల ఆగ్రహం.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు మంగళవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా నాయుడుపేట పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగనవాడి ప్రాజెక్టు కార్యదర్శి శ్యామలమ్మ సిఐటియు జిల్లా కార్యదర్శి శివకవి ముకుందా మాట్లాడుతూ అంగనవాడి అక్క చెల్లెమ్మల సమస్యలు పరిష్కరిస్తానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరలేదని, ఇకనైనా వారి డిమాండ్లు తీరుస్తూ అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, రాష్ట్రంలో అంగన్వాడీలు అందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, మినీ సెంటర్లు మెయిన్ సెంటర్ లగా మార్చాలని, వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలి. మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలి. హెల్పర్లు ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరములకు పెంచాలి. రాజకీయం జోక్యం అరికట్టాలి, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలి. అన్ని యాప్లు కలిపి ఒకే యాప్ గా మార్చాలి. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. బీమా అమలు చేయాలి. పెండింగ్ లో ఉన్న సెంటర్లు అద్దెలు 2017 టిఎ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే అమలు



చెయ్యాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలి. రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరములకు పెంచాలి. సంక్షేమ పథకాలు అమలు చేయాలి. లబ్ధిదారులకు న్యాయమైన ఆహారాన్ని సరఫరా చేయాలి. ప్రీస్కూల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓజిలి సెక్టార్ నాయకులు బి శ్యామలమ్మ, సంధ్య, నాయుడుపేట సెక్టార్ కు చెందిన కళావతి, విజయ సుకుమారి, పెళ్లకూరు సెక్టార్ నుంచి మేరీ, ప్రమీల, మునిరత్నమ్మ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నయనానందకరం మల్లాంలో లక్ష దీపోత్సవం.సప్త వర్ణ శోభితం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం.

**కాంతులీనిన స్వామి పుష్కరిణి.భక్తిశ్రద్ధలతో స్వామి శాంతి**

**కళ్యాణం,పుష్పయాగం.**

**చిట్టమూరు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా,చిట్టమూరు మండలం,మల్లాంలోని వళ్ళీ, దేవసేనా సమేత స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో లక్ష దీపోత్సవం నయనానందకరంగా నిర్వహించారు.కార్తీక బహుళ అమావాస్య సందర్భంగాఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పదివేల ప్రమిదలలో లక్ష ఒత్తులతో లక్షదీపోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు భాను ప్రకాష్ శర్మ శ్రీ కామాక్షి దేవి సమేత కోమలేశ్వర స్వామి,వళ్ళీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పలు రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది శాంతి కళ్యాణం,పుష్పయాగాన్ని అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.హాజరైన వందలాది మంది మహిళలు జ్యోతులు వెలిగించగా, దేదీప్యమాన దీపపు కాంతుల వెలుగుల్లో మిరుమిట్లు గోల్పేలా మల్లాం ఆలయం సప్తవర్ణ శోభితంగా దర్శనమిచ్చింది.అభిషేకాలు,అర్చనలు,విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించి



భక్తులచే దీపాలను పుష్కరిణిలో వదిలారు. దీపపు వెలుగుల కాంతుల్లో కాంతులీనిన స్వామి పుష్కరిణి నూతన శోభను సంతరించుకుంది.వందలాదిగా తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వసతులు ఏర్పాటు చేసి,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి,తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.

### మళ్లీ జగనన్నే సీఎం కావాలని విశేష పూజలు.





**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ సంక్షేమ సారధిగా పేరుగాంచిన మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో కూడా అఖండ మెజార్టీతో గెలిచి ముఖ్యమంత్రి కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఈదా రత్నశ్రీ మంగళవారం నాడు విశేష పూజలు నిర్వహించారు. నాయుడుపేట పట్టణంలో వెలసి ఉన్న అఖిలాండేశ్వరి సమేత జంబుకేశ్వర శివాలయంలో కార్తీక మాసం చివరి రోజులలో భాగంగా మంగళవారం లక్ష వత్తులతో ద్వీపాలు వెలిగించి సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదారత్నశ్రీ మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, అదేవిధంగా మన సూళ్లురుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ముచ్చటగా మూడోసారి శాసనసభ్యులుగా ఎన్నికై హ్యాట్రిక్ కొట్టాలని ఆ జంబుకేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కురుగొండ ధనలక్ష్మి, నాయుడుపేట అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్ పర్సన్ ఒట్టూరు రాధా కిషోర్ యాదవ్ ల చేతులమీదుగా పేదలకు వస్త్ర దానం నిర్వహించారు.

### డయాలసిస్ సెంటర్ ఏర్పాటు పనులను

### పరిశీలించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సూర్య మేజర్ న్యూస్**సూళ్లూరుపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య పోషక కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు పనులు శరవేగంగా జరుగుతున్నాయి మంగళవారం ఎమ్మెల్యే ఎలివేటి సంజీవయ్య పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే కృషితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు శరవేగంగా పనులు సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ డయాలసిస్ చేయించుకునేందుకు నెల్లూరు తిరుపతి నగరాలకు నియోజకవర్గంలోని డయాలసిస్ వ్యాధిగ్రస్తులు వెలుతూ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారందరికీ సూళ్లూరుపేట సీహెచ్ సీ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి తోడ్పాటు అందించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి కి విన్నవించడంతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు వెంటనే ఆమోదం తెలిపారని తెలియజేశారు.డయాలసిస్ సెంటర్ ఏర్పాటు పనులను శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులకు సూచించారుఈ కార్యక్రమంలో ఆయన వెంట శివాలయం చైర్మన్ స్వామి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్ మీజూరు రామకృష్ణా రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ అయితా శ్రీధర్ ఉన్నారు.

## దుర్భరం... అశ్వనీపురం గిరిజన వాసం

### -నిధులు రాక... నిర్మాణాలు సాగక...

### -గుడిసెలకే పరిమితం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రోడ్డుకు దూరంగా, పొలాల్లో నివాసాలు ఏర్పరుచుకున్న గిరిజనులు(యానాదులు) ప్రభుత్వ నిర్లక్ష్యంతో తాటాకు పూరిగుడిసెలకే పరిమితమై నివాసాలుంటూ దుర్భర పరిస్థితితో కొనసాగుతున్న వైనమిది. ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా అశ్వనీపురం సమీపంలోని పొలాల మధ్య జీవనం సాగిస్తున్న గిరిజనులు పలువురు దశాబ్ధకాలంగా పక్కాగృహాలకు నోచుకోవడం లేదు. గతంలో పొలాల మధ్య తాటాకు పూరిగుడిసెలు నిర్మించుకున్న ఆ గిరిజనుల్లో 12మందికి ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరుచేయగా నిర్మించుకున్నారు. మిగతా 15మందికి పదేళ్ళ క్రితం పక్కాగృహాలు మంజూరుకాగా ఆగిరిజనులు ఉన్న ఇళ్ళను తొలగించి పక్కాగృహాల నిర్మాణాలు ప్రారంభించి ఆప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసాలుండసాగారు. తీరా చూస్తే వారికి బిల్లులు మంజూరుకాలేదు. దాంతో ఇళ్ళ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఇక ఆ విషయం గురించి ఎందరికి మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోనందున వారికి స్వంతంగా ఇళ్ళు నిర్మించుకునే స్థోమత లేక కూలీనాలీ పనులద్వారా జీవనం సాగిస్తూ తాటాకుపూరి గుడిసెల నివాసాలకే పరిమితమయ్యారు. గిరిజనులకు ఎన్నెన్నో పథకాలు అంటున్న ప్రభుత్వాలు వారు అనాదిగా రహదారులు, సైడుకాలువలు ,తాగునీటి వసతిలేకుండా నానా అవస్థలు పడుతుండగా ఏడాదిన్నర క్రితం సిమెంటురోడ్లు నిర్మించారు. తాగునీరు అందిస్తున్నారు. సైడుకాలువలు మాత్రం నిర్మించలేదు. కాగా రెండు కుటుంబాల వారు పక్కాగృహనిర్మాణ పనులు నిలిచిపోగా ప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసం ఉంటుండగా మూడేళ్ళ క్రితం ఆగుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్ధికసాయం అందించకపోగా కనీసం వారికైనా పక్కాగృహాలు మంజూరుచేయలేదని వారు ఆవేదనతో తెలిపారు. తమకు గతంలో నిలిచిపోయిన గృహాల బిల్లులు చెల్లించి వాటిని పూర్తిచేసుకునే అవకాశం కల్పించాలని, ఇంకా అవసరమైన వారికి పక్కాగృహాలు మంజూరుచేయాలని పదేపదే ఏళ్ళతరబడి విలేకరులకు విన్నవించినా, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు మొరపెట్టుకుంటున్నా ఏమాత్రం ఫలితం లేకపోతుందని వారు తీవ్ర ఆవేదనతో తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలకు సంబంధించి బకాయిలు ఇక హుళక్కేనా అని పలువురు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం తొలుత రాష్ట్ర విభజనతో గృహనిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ఆన్‌లైన్ ఖాతాలు ఏర్పడనందున బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని అప్పట్లో అధికారులు చెబుతుండేవారు. అప్పట్లో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో 19,239గృహాలు పూర్తికాగా 3815గృహాలు వివిద దశల్లో ఉండేవి. 9242మంది గృహాల నిర్మాణాలు ప్రారంభించలేదని తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగా వివిద కారణాలతో మూడేళ్ళ తరువాత గృహనిర్మాణ కార్యక్రమం ఆరంభమైంది. అప్పటికే ఆత్మకూరు మండలంలో 150గృహాల నిర్మాణాలు నిలిచిపోగా దాదాపు 50లక్షల రూపాయల బకాయిలుండేవి. అశ్వనీపురం గిరిజనకాలనీలో 14ఇళ్ళ నిర్మాణం నిలిచిపోయి ఈనాటికీ పునాదులకే పరిమితమై కన్పిస్తున్నాయి. వారికి బిల్లులు చెల్లించనందున నిర్మాణం కొనసాగించలేక పూరిగుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. నాలుగు చినుకులు పడినా తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయని వారు వాపోతున్నారు. తాము నిరుపేదలం కావడంతో స్వంతంగా ఈ గృహాలను నిర్మించుకోలేకున్నామని వారు చెబుతుంటారు. గతంలో గృహాల నిర్మాణాలు పూర్తిచేసిన పలువురికి తుదిబిల్లు కూడా రాలేదని చెబుతున్నారు. నియోజకవర్గంలోని ఆరుమండలాల్లో దాదాపు 3కోట్ల రూపాయల బకాయిలున్నాయని అప్పట్లో అధికారులు తెలిపారు. నేటి అధికారులను ఆ బకాయిల గురించి అడుగగా ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. ఏళ్ళు గడిచిపోతున్నా ఆ బకాయిల గురించి ఎవరూ పట్టించుకోనందున ఇక హుళక్కే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా నానా అవస్థలు పడుతున్న అశ్వనీపురం గిరిజనుల గృహనిర్మాణ బిల్లులు చెల్లించాలని, లేదా కొత్త ఇళ్ళు మంజూరుచేయాలని వారు కోరుతున్నారు. పాలకులు కానీ, ఉన్నతాధికారులుకానీ స్పందించి ఆగిరిజనుల తాటాకు గుడిసెల నివాసాలను తప్పించి పక్కాగృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అమలుకునోచుకోని పాలకుల హామీలు





### -నెరవేరని కనీసకోర్కెలు

### -సమ్మెకు దిగిన అంగన్‌వాడీలు

### -కార్యాలయం ఎదుట నిరసన గళం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** న్యాయమైన తమ కోర్కెలను పాలకులు ఆమోదించడం లేదని, దయనీయమైన తమ పరిస్థితిపట్ల ఏమాత్రం కనికరించడంలేదని, ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చడంలేదని, ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిపిఎం, సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం మంగళవారం నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా నిరవధిక సమ్మెకు దిగారు. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు నినదించారు. సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్సర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, జిల్లా కౌలురైతులసంఘ ఉపాధ్యక్షుడు జి.లక్ష్మిపతి తదితరులు ప్రసంగించారు. తీవ్ర ఆవేదనలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకొని మంగళవారం నుండి విధులకు హాజరుకావడం లేదు. ఆత్మకూరులో అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్‌యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ ఆధ్వర్యంలో ఇటీవల ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మకు సమ్మెనోటీసును అందజేశారు. నేడు సమ్మెబాటపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణా కన్నా అదనంగా మనరాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని, సుప్రీమ్‌కోర్టు తీర్పుప్రకారం గ్రాట్యుటి అమలు చేయడం లేదని, పూర్తిసమయం కేటాయించి విధులు నిర్వహిస్తున్నా అంగన్‌వాడీలు కనీసవేతనాలకు నోచుకోవడం లేదని, ఎన్నిదపాలు ఆందోళనలు చేసినా ఏమాత్రం ఫలితమివ్వలేదని, దాంతో అనివార్యమై నిరవధిక సమ్మెకు దిగాల్సివచ్చిందని వారు తెలిపారు. పెరుగుతున్న నిత్యావసరసరుకుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు తదితరాల దృష్ట్యా తమకు కనీసవేతనాలివ్వాలని పదేపదే తాము కోరుతూ న్యాయమైన తమ కోర్కెలను ఆమోదించాలని ప్రాధేయపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నిబంధనలమేరకు సేవలందిస్తున్నామని, రకరకాల యాప్‌లతో సతమతమవుతున్నామని, అదనపు పనిభారం పెరిగిందని, విజిట్ల పేరుతో ఫుడ్‌కమీషనర్, ఇంకా పలువురు అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు తెలంగాణాకన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, అన్ని యాప్‌లను ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉంటూ మృతిచెందిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలుచేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఏబిల్లులు తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. నవంబరు20వతేదీ ఐసిడిఎస్ సిడిపివోలు, పిడిలకు సమ్మె నోటీసులివ్వడం, 20నుండి25వతేదీ వరకు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇవ్వడం, 23న జిల్లా కేంద్రాల్లో , ఆర్డీవో కేంద్రాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు, 25నుండి30వరకు సెక్టార్‌మీటింగ్ ప్రచారం, డిసెంబర్1నుండి 5వరకు లబ్దిదారుల్లో ప్రచారం, డిసెంబర్6న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాల సమర్పణ, మానవహారం , డిసెంబర్1నుండి8వతేదీవరకు నల్లబ్యాడ్జిలతో సెంటర్లకు హాజరవడం జరిగిందని,అయినా తమ కోర్కెలను ఆమోదించనందున నిరవధిక సమ్మెకు దిగామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఎస్. విజయమ్మ, ఆర్.సుప్రజ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, విజయలక్ష్మి, పుష్పకళ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, వేణుమాధవి, జమీలా, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో మెయిన్‌రోడ్డు దుస్థితి గమనిస్తారా ప్లీజ్....

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని మెయిన్‌రోడ్డు అక్కడక్కడా పెద్ద గుంటలు పడి అందరికీ తీవ్ర అసౌకర్యంగా ఉంది. పాలకులు, అధికారులు కాస్త పరిశీలిస్తారా అని పలువురు అడుగుతున్నారు. ఎల్‌ఆర్‌పల్లిలో మున్సిపల్ కార్యాలయం ఎదుట, సమీపంలో రోడ్డుకు పెద్ద గుంటలు పడి ఉన్నాయి. కార్యాలయం ఎదుట రామాలయం రహదారి అత్యంత అధ్వాన్నంగా ఉంది. ఎల్‌ఐసి కార్యాలయం ఎదుట రోడ్డుకు పెద్ద గుంటలు పడి వాహనకారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. రోడ్డుమధ్యలో డివైడర్లు గతంలో ఏర్పాటుచేయగా అక్కడక్కడా సర్కిల్స్‌వద్ద డివైడర్లమధ్య రోడ్డును నిర్మించకుండా వదిలేశారు. వాహనాలు ఆవలివైపుకు వెళ్ళాలంటే ఇబ్బందిగా ఉందంటున్నారు. పట్టణంలో ప్రధానరహదారి ఇంకా అక్కడక్కడా దెబ్బతిని ఉంది. పట్టణంలో కూడా రోడ్ల పరిస్థితి ,దుస్థితి ఈవిధంగా ఉంటే పాలకులు కానీ, అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. వాహనకారుల అవస్థలను ఇప్పటికైనా గమనిస్తారా, చర్యలు తీసుకునే పరిస్థితి ఉంటుందా



అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరి ఏవిధంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# 20లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం..

### రాబోయే ఎన్నికల్లో వైసీపీఘన విజయం సాధిస్తుంది...

### ఎమ్మెల్యేమేకపాటి విక్రమ్ రెడ్డి సహకారం..

### మండల వైసీపీ సీనియర్ నాయకులు కే.రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో..



**సంగం.మేజర్ న్యూస్.** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రం రెడ్డి సహకారం, మండల వైసీపీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలోనూతన%శీ%గా సి సి రోడ్ పనులు మంగళవారం ఆడ చేతుల మీదగా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బిట్ 1 సచివాలయం , మెయిన్ రోడ్డు,
సంగం లో 3000 పైగా ప్రజలు కలిగిన సంగం గ్రామము నందు గల మెయిన్ బజార్.వివేకానంద సెంటర్ , సీతలదేవి సెంటర్ , శివాజీ సెంటర్ , బలిజ పాలెం , పాత అరుంధతీవాడ , శ్రీనివాసపురం తదితర ప్రాంతాలు అనుసంధానం నందు, 1978 నందు వేసిన రోడ్డు , గత కొంత కాలంగా అస్తవ్యస్తంగా ఉండగా , నేడు కొత్త సీసీ రోడ్డు పనులు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి ఆదేశాలతో,రఘునాథ రెడ్డిపనులు ప్రారంభించారు. అనంతరం రఘునాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కి సంగం బిట్ 1 సచివాలయం పరిధిలోని ప్రజలు రోడ్డు సమస్య గురించి తెలియచేశారు అని అన్నారు.సమస్య తెలుసున్న ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి జి జి ఎం పి నిధుల ద్వారా 10 లక్షలు , జడ్పీ నిధుల ద్వారా 10 లక్షలు మంజూరు చేసి , మంగళవారం 20 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఎంతో కాలంగా అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు, నేడు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి కి , మండల వైసీపీ సీనియర్ నాయకులు రఘునాథ రెడ్డి కి, జెడ్పీటీసీ రావుల లక్ష్మికి, హృదయపూర్వక%శీ%గా ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిట్ 1 సచివాలయం కన్వీనర్ శివ , దేవాలయ చైర్మన్ పెరుమాళ్ళ రవీంద్ర బాబు , వైసీపీ నాయకులు జనార్ధన్ , ఆర్యవైశ్య నాయకులు అనుమాల శెట్టి రామారావు, మాధవ్ , కొరిమేర్ల వైసిపి నాయకులు మల్లిఖార్జున రావు , కరుణాకర్ , శివ , మధు , వెంకటేశ్వర్లు , మహేష్,ముస్లిం మైనార్టీ నాయకులు జహంగీర్ , మధు , సోషల్ మీడియా కన్వీనర్ వేణు , కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జైహో 2వ జాతీయ సమ్మేళనం పోస్టర్లు ఆవిష్కరణ .



**గూడూరు రూరల్.**మేజర్ న్యూస్.గూడూరులోని గాంధీ విగ్రహం దగ్గర “జైహో 2వ జాతీయ సమ్మేళనం” పోస్టర్ల ఆవిష్కరించారు.మొదటగా జైభారత్ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్, జైభారత్ %ాజ% పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శులు ఖదిజ్ఞాసి శ్యాంసుందర్, నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఖదిజ్ఞాసి విజయ్ కుమార్ లు “జైహో 2వ జాతీయ సమ్మేళనం” పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జైభారత్ జాతీయ కార్యదర్శి లోక్ నాథ్ మాట్లాడుతూ.నెల్లూరు పట్టణ సమీపాన పెన్నానది తీరాన.. పల్లిపాడు గ్రామంలో 102 సం.ల క్రితం మహాత్మా గాంధీ అమృతహస్తాలతో ప్రారంభమైన పినాకిని సత్యాగ్రహ (గాంధీ) ఆశ్రమంలో..అష్ఫాక్ – బిస్మిల్ల అమరత్వ దినమైన 2023.డిసెంబర్ 19 (మంగళవారం) న దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి విచ్చేస్తున్న ప్రతినిధులతోలిజైహో 2వ జాతీయ సమ్మేళనంలి నిర్వహిస్తున్నామని, జాతీయోద్యమ స్ఫూర్తితో జాతిని ఏకం చేసేందుకూ, మతోన్మాదాల్ని నిర్మూలించేందుకూ జాతీయస్థాయిలో నిర్మాణమౌతున్న మహెూద్యమం ఈ “జైహో” అని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో షేక్ మొహ్మద్, %ాఖ% సలీం,రమేష్ , లక్ష్మయ్య, అనీల్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్టం లో మార్పు కావాలి,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలి

### మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్




**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు అశోక్ పిల్లర్ సెంటర్ లో మంగళవారం తిరుపతి మాజీ ఎంపీ,మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ ఆధ్వర్యంలోకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి, బాయ్ బాయ్ జగన్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ తెలంగాణ లో కేసీఆర్ పోయి కాంగ్రెస్ వచ్చిందని,ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రజలు మార్పు కోరుకుంటూన్నారన్నారు. రైతు రుణ మాఫీ జరగాలని రైతులు,వంట గ్యాస్నిత్యావసర సరుకులు ధరలు తగ్గాలని ప్రజలు కోరుకుంటూన్నరన్నారు.కాంగ్రెస్ పార్టీ లో పదవులు పొందిన వారంతా తిరిగి రావాలని కోరారు.2024 లో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందన్నారు.కాంగ్రెస్ అధికారం లోకి రాగానే గతం లో ఆగిపోయిన దుగరాజపట్నం ఓడ రేవు వస్తుందన్నారు.ఓడరేవు ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం లోని పేద వారు కూడా లక్షాధికారులవుతారన్నారు. వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంట శ్రీనివాసులు రెడ్డి, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# వింజమూరు పంచాయతీ కార్యదర్శి హఠాత్ మరణం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న బి శ్రీనివాసులు హఠాత్ మరణం పొందారు వింజమూరుకు బదిలీపై వచ్చిన ఆయన కనీసం సంవత్సర కాలం కూడా విధులు నిర్వహించకుండానే కాలధర్మం చెందడం బాధాకర విషయమని ఎంపీడీవో ఎం రాజేష్ బాబు పంచాయతీ సర్పంచ్ ఎన్ సుజనా పంచాయతీ కార్యదర్శులు తెలిపారు ఆయన స్వగ్రామం గుంటూరు జిల్లా తెనాలి కి వెళ్లి ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు భగవంతుడు అన్ని విధాలుగా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కలిగిస్తూ అండగా నిలవాలని కోరుకున్నారు ఆయన వెంట జూనియర్ సహాయకులు శ్రీనివాసులు సచివాలయ కార్యదర్శులు నాగిరెడ్డి నరేంద్ర సందీప్ సిహెచ్ రమాదేవి పంచాయతీ సిబ్బంది చంద్ర రాము ప్రభాకర్ సునీల్ అనిల్ తదితరులు ఉన్నారు

## ముఖ్యమంత్రిని కలిసిన కోవూరు ఎమ్మెల్యే.



**విడవలూరు మేజర్ న్యూస్.**కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా తాడేపల్లి లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డిను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి పుష్పగుచ్చం అందచేయగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈయన వెంట కోవూరు వైఎస్ఆర్సిపి యువజన విభాగం కమిటీ అధ్యక్షులు నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి నెల్లూరు జిల్లా డి సి ఎం ఎస్ చైర్మన్ వీరి చలపతిరావు ఉన్నారు.ద

## ఉప ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక వైకుంటపురంలో నూతనంగా నిర్మించి ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గుడ్లూరు మాల్యాద్రితో కలిసి పర్యవేక్షించారు. అనంతరం అక్కడ వసతులను కట్టిన కట్టుబడలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో ఈ ఉప ఆరోగ్య కేంద్రాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలియపరిచారు. ఈ ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తే కావలి వైకుంఠపుర వాసులకు దగ్గరలోనే చికిత్స కార్యాలయం ఉంటుందని అనారోగ్యంగాఉన్న వారి కోసంఎంతో ఉపయోగపడుతుందని కమిషనర్ వివరించారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ.



**నెల్లూరు మేజర్ న్యూస్:** విజయవాడ తాడేపల్లి లో తన కార్యాలయంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఏపీ జిఈఎఫ్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలతో ఉద్యోగులు తమ సమస్యలను గురించి చర్చించారు. అనంతరం ఉపాధ్యాయల సమస్యలను ప్రభుత్వ పెద్దలకు వివరించేందుకు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి బయలుదేరి వెళ్లారు.

# ఎంతవరకైనా వెళతాం...తగ్గేదేలా...



**వెంకటగిరి మేజర్ న్యూస్** వెంకటగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న అంగన్వాడీ సిబ్బంది మంగళవారం నుంచి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిస్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. అంగన్వాడీల సమ్మె కారణంగా ప్రాజెక్ట్ పరిధిలోని వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి మండలాల్లో 261 అంగన్వాడీ సెంటర్లు మూతపడ్డాయి. అంగన్వాడీ సిబ్బంది సమ్మె కారణంగా దాదాపు 10 వేల మంది పిల్లలు, గర్భవతులు, బాలింతలకు ప్రభుత్వం తరపు సేవలు నిలిచిపోయాయి. సమ్మెలో పాల్గొన్న వెంకటగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి స్వరూప రాణి, తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య లు మాట్లాడుతూ, ఎన్నికల ముందు అంగన్వాడీలకు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ కంటే అదనంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆయాల వయో పరిమితిని 50 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని తెలిపారు. 2017 నుండి పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు విధులు నిర్వహించమని స్పష్టం చేశారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెలో 250 మంది టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయాలి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 15 నుంచి వచ్చే నెల 26వ తేదీ వరకు జరిగే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉదయగిరి మండల ప్రత్యేక అధికారి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటయ్య పేర్కొన్నారు మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల స్థాయి అధికారులు ఎంఈఓ లు ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బందితో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు అందజేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు గ్రామస్థాయి మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరమ్మ, హౌసింగ్ ఏఈ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# అడుదాం ఆంధ్ర ప్రోగ్రాం ఈనెల 15 నుండి ప్రారంభం



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలం లో ఆడుదాం ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం విజయ వంతం చేయాలని వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి కోరారు. వాకాడు మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం అయన మాట్లాడు తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఈ నెల 15 నుంచి ప్రారంబమవుతుందన్నారు మండలంలోని 12 సచివాలయాలకు క్రిడలకు సంబందించిన మెటీరియల్ ను వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి, ఎంపీడీఓ తోట గోపీనాథ్ డి డి వో లకు అందజేశారు.

# ఘనంగా కోవూరు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.



**విడవలూరు మేజర్ న్యూస్.** కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు పలు గ్రామాల్లో ఈ నాయకులు కార్యకర్తలు కేకులు కట్ చేసి పంచుకున్నారు మరికొన్నిచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టి ఘనంగా జన్మదిన వేడుకలను జరిపించారు కోవూరు గ్రామంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకల్లో భాగంగా పాదయాత్రను నిర్వహించారు అలాగే అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు కొడవలూరు మండలంలోని పలు గ్రామాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే జన్మదిన వేడుక సంబరాలను నిర్వహించారు

# క్రమశిక్షణ ఉన్నప్పుడే విద్యార్థులు రాణించగలరు. ఎమ్మెల్యే రామిరెడ్డి.

**కావలి మేజర్ న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక జౌహపర్తి కళాశాలలో విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడ పోటీలు మంగళవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి జ్యోతి వెలిగి ప్రారంభించారు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుకి గెలుపు, ఓటములు సహజమే కానీ ప్రతి ఒక్కరు కూడా క్రమశిక్షణతో మెలిగినప్పుడు తను విజయం సాధించగల నమ్మకము అనేది ఏర్పడుతుందని, కాబట్టి ప్రతి ఒక్క క్రీడాకారుడు సమయస్ఫూర్తిని పాటించి క్రమశిక్షణతో ఉన్నప్పుడు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని క్రీడా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ పట్టణ జిల్లా స్థాయిలో విద్యార్థుల్లో ఉండే ప్రతిభను వారు నిరూపించేందుకు 50 రోజులు ఆంధ్ర ఆడుదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. డిసెంబర్ 18వ తేదీ నుంచి సుమారు 50 రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందని గ్రామాల్లో సచివాలయం పట్టణాల్లో మరియు జిల్లాస్థాయిలో ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ గొప్ప కార్యక్రమాన్ని కూడా




క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవాళ్లు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, పిడి మాల్యాద్రి మరియు జెబి కళాశాల సిబ్బంది తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు మేజర్ న్యూస్:** ఒంగోలులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి ని,తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మంచి మనసున్న బాలినేని శ్రీనివాస్ రెడ్డి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## జగనన్న ఎందుకు కావాలో......

## గ్రామస్తులకు చెప్పండి.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో

## వైకాపా నాయకులు.



**ముత్తుకూరు, డిసెంబర్ 12 (మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ఎందుకు కావాలో వల్లూరు గ్రామపంచాయతీ ప్రజలకు స్పష్టంగా చెప్పాలని గ్రామ వాలంటీర్లు, గృహసారధులుకు స్థానిక సర్పంచ్ పల్లికొండ పెంచల ప్రతాప్ ముదిరాజ్ సూచించారు. మంగళవారం సాయంత్రం స్థానిక గ్రామ సచివాలయంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని సర్పంచ్ అధ్యక్షతన ప్రభుత్వం నిర్వహించింది. ఎంపీపీ సుగుణ, సచివాలయాల మండల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, సచివాలయం కన్వీనర్లు పోచారెడ్డి చెంగారెడ్డి ,బండ్ల పెంచలయ్య, ఎంపీడీవో లక్ష్మణ్ కుమార్, గ్రామ సచివాలయం డిడిఓ అర్చన, గ్రామస్తులు సచివాలయంసిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి సంబంధించి ప్రత్యక్ష నగదు బదలి ,పరోక్ష ప్రయోజనాల చార్ట్ ను సర్పంచ్ ఆవిష్కరణ చేశారు. అదే విధంగా కిట్లు పంపిణీ చేశారు. వల్లూరు గ్రామపంచాయతీకి సుమారు 15 కోట్ల 30లక్షల రూపాయలు ఖర్చుపెట్టినట్లు డిస్ప్లే బోర్డు ద్వారా అధికారులు తెలియపరిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధిని తెలియపరుస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు

## పంపిణీ..

## అల్లూర్తి ఉప సర్పంచ్ ఖాదర్ బాషా..

**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలోని అల్లూర్తి గ్రామంలో మంగళవారం రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో వరద బాధితులకు నిత్యావసర సరకులు పంపిణీ చేసినట్లు ఉప సర్పంచ్ ఖాదర్ బాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సంభవించిన మిచాంగ్ తుఫాన్ ధాటికి గ్రామంలోని , ఎస్టీ కాలనీ లోని పలు ఇళ్లలోకి వరద నీరు రావడంతో.. వారికి ప్రభుత్వం అందించే నిత్యావసర సరకులైనటువంటి బియ్యం, నూనె, కందిపప్పు, ఎర్రగడ్డలు, ఉర్లగడ్డలు, అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వో సురేష్, డీలర్ ప్రసన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో రుద్రరాజు విశేష సేవలు

## - దిగ్విజయంగా ఏడది పూర్తి

## - జిల్లా నేత అనిల్ కుమార్ రెడ్డి

**నెల్లూరు ,మేజర్ న్యూస్** దశాబ్దాల చరిత్ర గలిగిన కాంగ్రెస్ పార్టీకి పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అందించిన సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా నేత సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఏడాది దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం విజయవాడలో గిడుగును కలిసి ఆయన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాల పాటు రుద్రరాజు సేవలందించారని ఆయన గుర్తు చేశారు. దీనిని గుర్తించిన పార్టీ అధిష్టానం ఆయనకు పిసిసి బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. రుద్రరాజు క్రమశిక్షణ గలిగిన కార్యకర్తగా ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్లో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన ఎంతగానో శ్రమిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి కూడా రుద్రరాజు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని చెప్పారు కృషి చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్




పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ, యువనేత రాహుల్ గాంధీ సారథ్యంలో రుద్రరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో ఏపీలో పటిష్టం కావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ఏపీలో పూర్వైభం రానుందని అనిల్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకున్నారని, కాంగ్రెస్ పార్టీ అయితేనే తమకు న్యాయం జరుగుతుందని ప్రజలు భావించి పట్టం కట్టడం జరిగింది అన్నారు. ఇదే రీతిలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఈ దేశానికి రాష్ట్రానికి సుస్థిర



పాలన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని ఇది శుభ పరిణామం అని అన్నారు. తెలుగు ప్రజల ఆశా కిరణం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకోవడమే ఆంధ్రుల ముందున్న లక్ష్యమని, ఆ దిశగా పార్టీ బలోపేతం కానుందని అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి సహకారానికి ఏడీఎఫ్ వేదిక -ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

### చాబోలు, వెంకటాపురం విద్యార్థుల కోసం బస్సు ఏర్పాటు

**మర్రిపాడు మేజర్ న్యూస్ :**ఆత్మకూరు నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరి సహాయ సహకారాలతో పార్టీలకు అతీతంగా అభివృద్దే ధ్యేయంగా ఏర్పాటు చేసిన వేదికే ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం అని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితో పాటు అందరం భాగస్వామ్యులై మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆయనమంగళవారం మర్రిపాడు మండలం చాబోలు గ్రామంలో దుత్తలూరు మోడల్ పాఠశాలకు వెళ్లే చాబోలు, వెంకటాపురం విద్యార్థుల సౌకర్యార్థం ఏడీఎఫ్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన బస్సును ఆయన విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ప్రారంభించి సంవత్సరం రోజులు పూర్తయిందని, ఈ వేదిక ద్వారా ఆత్మకూరు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఏర్పాటు చేసినట్లు వివరించారు. నియోజకవర్గంలోని ప్రజలకు విద్యా, వైద్యం, మౌళిక వసతుల కల్పన, ఉద్యోగ అవకాశాల కోసం నైపుణ్యాభివృద్ధి, రైతాంగం కోసం అవసరమైన సలహాలు, సూచనలు అందచేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, వీటన్నింటిని కోసం నియోజకవర్గానికి చెందిన బయట ఉంటూ వ్యాపారాలు, ఉద్యోగాలు నిర్వహిస్తున్న వారందరిని ఈ వేదికపైకి తెచ్చి సాధించడం జరిగిందని అన్నారు. ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరంలో భాగంగా ఇప్పటి వరకు రూ.18 కోట్ల వరకు అందరి సహకారంతో అందచేశారని, ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం, సంగం ఐటీఐ కళాశాల, 100కు పైగా పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంల ఏర్పాటు, ప్రతి పంచాయతీలో అవసరమైన మౌళిక



వసతుల కల్పనకు ఇప్పటికే గుర్తించిన పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. మార్చిలోగా రూ.40 కోట్లు వరకు సహకారం అందిపుచ్చుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఏడీఎఫ్ ఏర్పాటుకు ఈ రోజు కార్యక్రమం ఒక చక్కటి ఉదాహరణగా నిలిచిందని, వెంకటాపురం, చాబోలు గ్రామాలలో ఉంటున్న విద్యార్థులు దుత్తలూరులోని మోడల్ పాఠశాలకు వెళ్లి చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్న సమయంలో బస్సు ఏర్పాటు చేయాలని కోరారని, ఏడీఎఫ్ ద్వారా గ్రామస్తుల సహకారంతో బస్సు ఏర్పాటు చేశామని, దానికి అవసరమైన నెలవారీ ఖర్చులు గ్రామానికి చెందిన కృష్ణప్రసాద్, గ్రామస్తులు నిర్వహించేందుకు ముందుకొచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ వెంకట సుబ్బారెడ్డి చాబోలు గ్రామ వైసిపి నాయకులు కృష్ణ ప్రసాద్ రెడ్డి మండలంలోని పలు గ్రామాల పంచాయతీల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమీక్ష





**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )**టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో సలహా మండలి సభ్యుల సమావేశం ఢిల్లీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ నెల 17 నుంచి ప్రారంభమయ్యే ధనుర్మాసం సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజలు, న్యూఇయర్ వేడుకలు, అనంతరం వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా ఉత్తర భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న టీటీడీ ఆలయాల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమాలు పూర్తిగా విరాళాల ద్వారానే నిర్వహించాలని, టీటీడీ నిధులు వినియోగించకూడదని నిర్ణయించారు. గత ఏడాది నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మండలి ఛైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇతర అనేక అంశాలపై సమీక్షించి మండలి సభ్యుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు.

# దుగ్గిరెడ్డి జన్మదిన వేడుకల్లో మేకపాటి

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలం జాగోలు గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి కృష్ణ ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మంగళవారం పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి ఆయనకు ప్రత్యేకంగా కేకును కట్ చేసి స్వీట్లు తినిపించారు. దీంతో ఆ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. పుట్టినరోజు సందర్భంగా దుగ్గిరెడ్డి కృష్ణ ప్రసాద్ రెడ్డి గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల వైసిపి ప్రభుత్వం లోకి అడుగు పెట్టినప్పటికీ అనేక మన్ననల్ని పొందిన దుగ్గిరెడ్డికి స్థానిక ఎమ్మెల్యే కూడా స్వయంగా పాల్గొని పుట్టినరోజులు శుభాకాంక్షలు తెలపడం ఎంతో గర్వించదగ్గ విషయం అయింది. రాజకీయంగా కృష్ణ ప్రసాద్ రెడ్డి ఎంతో మెలకువలతో రాణిస్తున్నడంతో పేరు సంపాదించుకున్న వ్యక్తిగా ముందుకు వెళ్తున్నాడు.



ఈ తరుణంలోనే ఆయనకు అరుదైన గౌరవం లభిస్తోంది. ఆయన పుట్టినరోజు సందర్భంగా మండలంలోని పాలు గ్రామాల నుంచి సర్పంచులు వైసీపీ నాయకులు కార్యకర్తలు వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.